పద్మ అవార్డ్స్ - 2024కు ఆన్‌లైన్ ద్వారా
నామినేషన్ల స్వీకరణ: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డ్స్- 2024 ప్రధానంలో భాగంగా నామినేషన్లు ఆన్లైన్ ద్వారా స్వీకరించబడుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మ అవార్డ్స్- 2024లకు సంబంధించి పద్మ విభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ మూడు అవార్డుల కేటగిరీలకు సంబంధించి నామినేషన్లను ఈనెల 15 సెప్టెంబర్ 2023 తేదీ లోపు వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ పోర్టల్‌లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రజల స్థితిగతులను మార్చేందుకే 'ఉపాధి హామీ'

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు

క్షేత్రస్థాయిలో ప్రజల స్థితిగతులను మార్చేందుకు మహాత్మా గాంధీ ఉపాధి పథకం చేపట్టడం జరిగిందని, ప్రతి రూపాయిని అర్థవంతంగా ఖర్చు చేయవలసిన భాధ్యత అధికారులపై ఉంటుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి అన్నారు. చిత్తూరు కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులపై రీజనల్ స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యానపంటల పెంపకంలో భాగంగా 7,328 ఎకరాలలో పంట సాగుకు పరిపాలనా అనుమతలు మంజూరు కాగా 5,094 ఎకరాలలో పంట సాగు చేస్తున్నారని, దీనిని వంద శాతం పూర్తి చేయాలని, పంట భూమి భూసారం, నీటి లభ్యతను అనుసరించి పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. మార్కెటింగ్ శాఖ సహకారంతో రైతుల పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ నిర్మాణాలకు సంబంధించి 280 పనులు మంజూరు కాగా 144 పనులు వివిధ దశలలో ఉన్నాయని, మంజూరైన పనులు 31 అక్టోబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉద్యాన పంట సాగులో గుడిపాల, గుడిపల్లి, రామకుప్పం మండలాలలో పనితీరు బాగుందని, మిగిలిన మండలాలు కూడా పనులను వేగవంతం చేయాలన్నారు. మస్టర్ వెరిఫికేషన్ విధానంలో చిత్తూరు జిల్లాకు సంబంధించి బైరెడ్డిపల్లి, పెద్దపంజాణి బైరెడ్డిపల్లి మండలాలలో వేగవంతం చేయాలని అన్నారు. 697 గ్రామ పంచాయతీ పరిధిలో 593 సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల షెడ్ల నిర్మాణాలు ఉండగా మరో 96 షెడ్లనిర్మాణాలు మంజూరు అయ్యాయని, వివిధ దశలలో ఉన్నాయన్నారు. గ్రామ సచివాలయ భవన నిర్మాణాలకు సంబంధించి 519 పనులకు గానూ 254 నిర్మాణాలు, 504 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు గానూ 234 లను నిర్మాణాలను, 351 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలకు గానూ 70 నిర్మాణాలను పూర్తిచేసి సేవలందిస్తున్నామని, మిగిలినవి త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి

ఈ సమీక్షలో ఉపాధి హామీ డైరెక్టర్ చిన్నతాతయ్య, వాటర్‌షెడ్ డైరెక్టర్ పివిఆర్ ఎం.రెడ్డి, జాయింట్ కమిషనరీ శివప్రసాద్, డిప్యూటీ కమిషనర్ విజిలెన్స్ మల్లికార్జునరెడ్డి, సోషల్ ఆడిట్ డైరెక్టర్ జగదీష్, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల డ్వామా పిడిలు గంగాభవాని, మద్దిలేటి, డిఆర్డిఏ పిడి తులసి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి ఏపీడీలు, ఏపీవోలు, విసిలు పాల్గొన్నారు.

నీటి నిల్వ సామర్థ్యం పెంచాలి

ఐరాల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం కింద శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని భావించడం జరిగిందని గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి అన్నారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా ఐరాల మండలం వడ్రంగిపల్లి గ్రామపంచాయతీ మిట్ట ఇండ్ల వద్ద రూ.4.40లక్షలతో నూతనంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమత్ సరోవర్ పనులను పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ మీరు అడిగిన వెంటనే పనులు కల్పిస్తున్నారా, చేసిన పనులకు కూలి గిట్టుబాటు అవుతుందా, సకాలంలో బిల్లులు పెడుతున్నారా, కూలి చేసిన పనులకు సకాలంలో కూలి డబ్బులు అందుతున్నాయా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కూలీలకు సూచించారు. గ్రామంలో చేపడుతున్న అమృత్ సరోవర్ కుంటలో ఇప్పటివరకు పూడికతీత పనులు 2542 క్యూబిక్ మీటర్ల పూడికత పనులను 150మంది కూలీలతో ఏడు వారాలపాటు చేపట్టడం జరిగిందని ఏపీఓ సంధ్యారాణి గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్‌కు తెలిపారు. అమృత్ సరోవర్ కింద చేపట్టిన కుంట లోతు నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచాలని అధికారులును ఆదేశించారు. తద్వారా చేపల పెంపకంకు అవకాశం ఉంటుందన్నారు. ఉపాధి కూలీలకు, రైతులకు అధిక సంఖ్యలో పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లతోటల పెంపకం, కొబ్బరి మొక్కలు, బండి ప్లాంటేషన్, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రైతులకు పనులు కల్పించి వారు ఆర్థిక వనరులను పెంచుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పని అడిగిన ప్రతి కుటుంబానికి వెంటనే పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అమత్ సరోవర్ పథకంతో నూతన కుంటలు తవ్వకం ద్వారా చుట్టుపక్కల బోర్లలో నీటిమట్టం పెరుగుదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి స్థానిక దాతల సహకారంతో చెరువు కట్టపై ఏర్పాటు చేసిన మొక్కల పెంపకాన్ని కమిషనర్ పరిశీలించి సర్పంచ్‌ని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఎంపిక చేసినందుకు ఐరాల మండలం ఏపీవో సంధ్యారాణి, ఉపాధి హామీ సిబ్బందిని కమిషనర్ అభినందించారు. జాయింట్ కమిషనర్ శివప్రసాద్, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్సీ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధి పథక సంచాలకులు గంగా భవాని, డిపిఓ లక్ష్మి, తులసి, డిఎల్‌డిఈ రవికుమార్, ఎంపీడీవో నాగరాజు, డ్వామా పీడీ గంగాభవాని, ఎంపీడీవో నాగరాజ, ఏపీవో సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐరాలలో ఉపాధి పనుల పరిశీలన

పాఠశాల భూమి కబ్జా

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వ అధికారిగా ఉన్నత స్థాయిలో ఉంటూ పాఠశాలకు కేటాయించిన భూమిని కబ్జాచేసి తమదేనంటూ బెదిరింపులకు పాల్పడిన ఘటన మేజర్ పంచాయతీ కార్వేటినగరం సుద్దగుంట ఏఎడబ్ల్యూలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. 1976లో పక్కాగృహాల నిర్మాణం కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేనంబర్ 1784లో ఒక ఎకరా 22 సెంట్ల భూమిని కొనుగోలు చేసింది. అయితే 1996లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జడ్పీ చైర్మన్‌గా ఉన్న గోవిందస్వామి 64సెంట్ల ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసినట్లు రికార్డులు సష్టించి 1996లో చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అప్పటికే 122 సెంట్ల భూమిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, క్రీడామైదానంతో పాటు గ్రామానికి మంచినీరు అందించడం కోసం తాగునీటి బావిని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఆ భూమిపై కన్నేసిన ప్రభుత్వ అధికారి మాజీ జడ్పీ చైర్మన్ గోవిందస్వామి కుమార్తె వనజతో కలిసి భూఆక్రమణకు పాల్పడి ప్రభుత్వభూమిని కాజేసేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఉన్న భూమి చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేశారు. దీంతో అదే గ్రామానికి చెందిన జీ.బాలసుబ్రమణ్యం స్పందన కార్యక్రమం ద్వారా సమస్యను జిల్లా అధికారుల దష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ స్థలాన్ని పరిశీలించి పూర్తినివేదిక అందించాలని మండల తహసీల్దార్ రవికుమార్‌ను ఆదేశించారు. దీంతో తహశీల్దార్, ఎంపీడీవో మోహన మురళీ, ఎంఈవో విజయకుమార్‌లతో కలిసి గ్రామానికి చేరుకుని ఆక్రమణకు గురైనస్థలాన్ని పరిశీలించి అనధికారంగా ఏర్పాటు పెన్సింగ్‌ను తొలగించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యంతో పాటు పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన పాఠశాల స్థలంలో గత 24 సంవత్సరాలుగా అంగన్వాడీ భవనం కోసం పోరాటం చేస్తున్నామని, అది ఆక్రమార్కులు అడ్డుకోవడం వల్లే భవన నిర్మాణం చేయలేకపోయారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల ఆవరణంలో ఉన్న 64సెంట్ల భూమిలో అంగన్వాడీ భవనం నిర్మాణం చేయాలని, అలాగే క్రీడామైదానం ఏర్పాటు చేయాలని కోరారు. టీడీపీ మాజీ జడ్పీ చైర్మన్ గోవిందస్వామి కుటుంబ సభ్యులు పాఠశాలకు పిల్లలను వెళ్లకుండా దారిని కూడా ఆక్రమించడంతో పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోందన్నారు.

అక్రమార్కులు ఏర్పాటు చేసిన పెన్సింగ్‌ను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

సురక్షిత జోన్లుగా ఎత్తయిన నడకమార్గాలు

- యాత్రికుల భద్రత, వన్యప్రాణుల రక్షణా రెండూ ముఖ్యమే
- ఎపి వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ మధుసూదన్‌రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి - తిరుమల

యాత్రికుల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణ రెండూ ముఖ్యమేనని, తిరుమల నడకమార్గాల్లో ఎత్తయిన నడకమార్గాలు ఏర్పాటుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ మధుసూధన్ రెడ్డి వెల్లడిరచారు. క్రూరమగాలు దగ్గరకు రాకుండా ఈ మార్గాలను సురక్షిత జోన్లుగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ లక్ష్యమని తెలిపారు.

తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం మధుసూధన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికులకు జంతువులు తారసపడకుండా చేపట్టాల్సిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలపై టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డితో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. చిరుత దాడిలో ఆరేళ్ల చిన్నారి మతి చెందిన ఘటన తరువాత తిరుమల కాలిబాట మార్గాలు, ఘాట్ రోడ్లలో భద్రతా చర్యలను ముమ్మరం చేసినట్టు తెలిపారు. ఏడో మైలు నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు 20 రియల్ టైమ్ హై-ఫై కెమెరాలు, మరో 300 కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేశామన్నారు. మరో 500 అధునాతన సిమ్ బేస్డ్ రియల్‌టైమ్ కెమెరా ట్రాప్ లను కొనుగోలు చేసి ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటివరకు ఐదు చిరుతలను బంధించి ఎస్వీ జూపార్కుకు తరలించామని తెలిపారు. అలిపిరి నడకమార్గంలోని దుకాణాల్లో ఆహార వ్యర్థాలను పడేస్తుండడం వల్ల, వీటి కోసం జింకలు, అడవిపందులు, కుక్కలు వంటి జంతువులు వస్తున్నాయని చెప్పారు. ఈ జంతువుల కోసం చిరుతలు, ఎలుగుబంట్లు ఇటువైపు వస్తున్నాయని, ఈ కారణంగా ఆహారపదార్థాలు విక్రయించే దుకాణాలపై ఆంక్షలు విధించామని తెలిపారు. నడకమార్గాల్లో సాధారణ స్థితి నెలకొనే వరకు సెక్యూరిటీ గార్డు తోడుగా 100 మంది భక్తులను గుంపులుగా పంపడం, 12 ఏళ్లలోపు పిల్లలను మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే అనుమతించడం, ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలు అనుమతించడం వంటి చర్యలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. శేషాచల కొండలు అరుదైన వక్షజాలం, జంతుజాలంతో గొప్ప ప్రకతి సౌందర్యాల నిధిగా ఉన్నాయన్నారు. నూతన నడక మార్గాల్లో యాత్రికులు ప్రకతి అందాలను వీక్షించి గొప్ప అనుభూతిని పొందుతారని, వన్యప్రాణులు హాయిగా సంచరిస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అటవీ సంరక్షణాధికారి నాగేశ్వరరావు, టీటీడీ డెప్యూటీ సీఎఫ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో విస్తత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో టీటీడీ ఈఓ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు సుబ్బరాజు, తిప్పేస్వామి, సివిఎస్వో నరసింహ కిషోర్ పాల్గొన్నారు.

గృహనిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయండి: కలెక్టర్

జగనన్న గృహ నిర్మాణలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన గృహాల నిర్మాణాలను పూర్తిచేసే విషయంలో మండల, మున్సిపల్ అధికారులు, హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాకు మంజూరైన ఇళ్ల పురోగతికి సంబంధించి హౌసింగ్ పిడి పద్మనాభంతో కలసి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 73,584 ఇళ్ళు మంజూరు కాగా 68,543 ఇళ్ళు వివిధ దశలలో కలవని, బిబిఎల్‌లో ఉన్న ఇళ్లను బిఎల్‌కు, బిఎల్ఓ ఉన్న ఇళ్లను ఆర్ఎల్‌కు, ఆర్ఎల్‌లో ఉన్న ఇళ్లను, ఆర్‌సిలో ఉన్న ఇళ్లను కంప్లీషన్‌కు తీసుకురావాలని అన్నారు. సిమెంట్, ఇసుక, కమ్మి, గృహనిర్మాణ సామాగ్రికి ఎటువంటి ఇబ్బందులు లేనందున, అక్టోబర్ పైన వర్షాలు కురవడం ప్రారంభం అయితే ఇంటి నిర్మాణాలు జరపడం కష్టతరం అవుతుందని, కావున ఆలోపు ఆర్‌సిస్థాయి నుండి కంప్లీషన్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తిపై ఎక్కువ శ్రద్ధపెట్టి మిగిలిన వివిధ దశలలో ఉన్న, ఇళ్ల పురోగతికి లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్లనిర్మాణాలు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇందుకు క్షేత్రస్థాయిలోని అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విషయంలో సమన్వయం చేసుకుని ప్రతి లబ్ధిదారుని ఇంటి స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండలాల వారీగా వారికి మంజూరు కాబడ్డ ఇళ్ళు, వాటి పురోగతిని సమీక్షించి వారాంతపు లక్ష్యాలను నిర్దేశించారు.

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలకు సంబంధించి వారానికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల పురోగతికి సంబంధించి పంచాయతీ రాజ్ ఇంజినీర్‌లతో, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పురోగతికి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేసేందుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్ళి లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు నిర్మించిన భవనాల నిర్మాణాలకు సంబంధించి పేమెంట్‌లు పెండింగ్‌లో లేవని, ఈ అంశాన్ని దష్టిలో ఉంచుకుని వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణాల పురోగతిపై ఇంజినీర్లు దష్టి పెట్టాలన్నారు. మండలాల వారీగా మంజూరైన భవనాలు, వాటి పురోగతి, పురోగతిలో వెనుకబడి ఉండడానికి గల కారణాలను మండలాల వారీగా సమీక్షిస్తూ అధికారులకు కలెక్టర్ తగు దిశానిర్దేశం చేశారు. గ్రామ సచివాలయ భవన నిర్మాణాలకు సంబంధించి 519 పనులకు గానూ 248 నిర్మాణాలు, 504 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు గానూ 227లను నిర్మాణాలను, 351 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలకు గానూ 66 నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, పిఆర్‌డిఈ, ఏఈలు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

జిల్లాలో నాలుగో రోజూ టిడిపి నిరసనలు

కుప్పంలో

ప్రజాశక్తి- కుప్పం: చంద్రబాబు అక్రమఅరెస్టు నిర్వహిస్తూ నాలుగో రోజైన మంగళవారం కుప్పంలో భారీగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నిరాహార దీక్ష చేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని లేకుంటే తమ ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ఎన్ని రోజులైనా నిరాహార దీక్ష చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవినీతి మచ్చలేని చంద్రబాబుపై అవినీతి మచ్చవేసి మానసిక వేదనకు గురిచేయడం సమంజసం కాదని, కక్షపూరిత రాజకీయాలు చేయడం మానుకోవాలని కోరారు.

గుడిపల్లి: మండలంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ నాలుగవ రోజు నిరాహార దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ ఏఎంసి చైర్మన్ ఆర్.చంద్రశేఖర్, నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళిత నాయకుడు కన్నన్, మాజీ జడ్పిటిసి బెటప్ప నాయుడు, క్లస్టర్ ఇన్చార్జిలు హీమంబరీ గౌడ్, మునిరాజు, సర్పంచులు నారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: చంద్రబాబును అక్రమంగా జైల్లో ఉంచినంతమాత్రాన తెలుగుదేశం పార్టీ భయపడదని జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో రిలే నిరాహారదీక్షను ప్రారంభించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు, ఉపసర్పంచ్ లోకనాథం నాయుడు, వంశీ చౌదరి, రమేష్, కష్ణకుమారి, రాజేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: ప్రాథమిక ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం అక్రమంగా నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు త్యాగరాజు ఆధ్వర్యంలో పలమనేరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మురళి, నదీమ్, మోహన్, కళ్యాణ్, భవంత్ చంద్ర, గంగాధర్ పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో.

15 నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష'

జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్షిస్తున్న డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 15 నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం' జరుగుతుందని నోడల్ అధికారి డాక్టర్ రవిరాజు తెలిపారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో స్టేట్ స్పెషల్ ఆఫీసర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి చేపట్టబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ఉద్యేశమన్నారు. 15వ తేదీ నుంచి ప్రతి వాలంటీర్, ఆశా కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి ఏదైనా వ్యాధులతో బాధపడుతుంటే వాటిని నోట్ చేయాలన్నారు. మరుసటి రోజు ఆరోగ్యకార్యకర్త ఏంఎల్‌హెచ్‌పి సంబంధిత ఇంటిలో ఆవ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి తదుపరి చికిత్స కోసం ఈనెల 30వ తారీకు నుంచి స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా హెల్త్ వెల్నెస్ సెంటర్ల చికిత్స కార్యక్రమానికి అందరూ ప్రజలు వివిధ రకాల వ్యాధులతో బాధపడేవారు వచ్చి చికిత్స చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఇలా ఇంటింటి సర్వే 15 నుంచి 29 వరకు జరుగుతుందని తెలిపారు. 30 నుంచి అక్టోబర్ నెల చివరి వరకు ఒక నెలపాటు ఈ ప్రత్యేక డాక్టర్ల ద్వారా ప్రజలకు చికిత్స కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ లైన్‌డిపార్ట్మెంట్‌ల ద్వారా మానిటర్ చేస్తూ స్పెషల్ ఫోకస్‌గా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకునేటట్లు అవగాహన కల్పించాలని తెలిపారు. అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డిపిఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ సందీప్, డాక్టర్ శిరీష, శ్రీనివాసులు డి.ఎం ఓ, వివిధ ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీఈఆర్ సర్వేను వేగవంతం చేయండి..

నాడు - నేడు పనులు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండాలని ప్రభుత్వం భావించి జీఈఆర్ (గ్రాస్ నమోదు నిష్పత్తి) సర్వే నిర్వహిస్తోందని, సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించాలని, నాడు - నేడు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో జీఈఆర్ సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పైబడి 18 సంవత్సరాలలోపు ఉన్న వారు తప్పనిసరిగా పాఠశాలల్లో ఉండాలని, చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దు జిల్లా కావడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిన 18 సంవత్సరాలలోపు గల పిల్లలను గుర్తించి వారి వివరాలు తప్పనిసరిగా మైగ్రేటెడ్ కింద నమోదు చేయాలని అన్నారు. ఈ సర్వే ప్రక్రియను మరో రెండు రోజులలో పూర్తి చేయాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, డిజిటల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా వారి సచివాలయ్ పరిధిలోని పాఠశాలల్లో సందర్శించాలన్నారు. నాడు-నేడు పనులకు సంబంధించి పనులను సకాలంలో పూర్తి చేయాలని, సిమెంట్ అవసరమైన పక్షంలో ఇతర ప్రాంతాల నుంచి సర్దుబాటు చేస్తామనన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటర మణారెడ్డి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి- నగరి:

ఉమ్మడి జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సురేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు గాను అండర్-17 బాలబాలికల ఎంపిక ఈనెల 14వ తేదీన చిత్తూరు జిల్లా యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను, అండర్-14 బాలబాలికలకు ఈ నెల 15వ తేదీన తిరుపతి జిల్లా వడమాలపేట జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోను జరుగుతుందన్నారు. ఎంపిక పోటీలకు విచ్చేసే క్రీడాకారులు ఎలిజిబుల్ ఫామ్స్, మిడ్‌డే మీల్స్ అక్విటెన్స్ ఫామ్స్, స్టడీ అండ్ కాండక్ట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డ్ తీసుకురావాలని అన్నారు. దీంతో పాటు కోచ్ కమ్ మేనేజర్లు ప్లేయర్ ఎంట్రీఫామ్‌ను, ఎంట్రీ ఫామ్ ఫర్ మండలలెవల్ ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లను సమర్పించవలసి ఉంటుందని అన్నారు. తిరుపతి జిల్లాకు సంబంధిత క్రీడాకారులు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి విజయకుమారిని 98493 13062 నెంబరుకు, ఎస్.బాబును 94906 20292 నెంబరుకు, అన్నమయ్య జిల్లాకు సంబంధిత క్రీడాకారులు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వసంతను 90105 34918 నెంబరుకు సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- సోమల: సదుం మండలం బూరగమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 142మంది విద్యార్థులకు వైద్యసిబ్బంది మంగళవారం కంటి వైద్యపరీక్షలను నిర్వహించారు. వైద్యాధికారిని గిరీష రెడ్డి ఆధ్వర్యంలో ఆప్తమాలజిస్ట్ నరసింహులు విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలను అందజేస్తూ విద్యార్థులు ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని ఎల్లప్పుడూ తీసుకోవాలని ముఖ్యంగా శరీరంలో అన్ని అవయవాల్లోకి ప్రధానమైనది కన్ను, అలాంటి కంటి పరిరక్షణకు చూపు స్పష్టంగా కనపడడానికి విటమిన్ కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉదయ భాస్కర్, నీలకంఠ, శ్రీవాణి, సుమలత, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి: ఎంఈఓ

ప్రజాశక్తి -పాలసముద్రం: ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆముదాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు.

ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెనూప్రకారం భోజనం చేయాలని, రాగి జావా తప్పకుండా విద్యార్థులకు అందించాలని హెచ్చరించారు. ముఖ్యంగా తాజా కూరగాయలు వాడాలని తెలిపారు. విద్యార్థులకు చేసిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తంచేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని బెలుపల్లి పంచాయతీ పరిధిలోని బురిశెట్టిపల్లి గ్రామంలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మంగళారం సీజనల్ వ్యాధులు నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రం ఉండాలని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రమ, ఆశా చిలకమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యం విశాలమైనది

: డాక్టర్ బి.తేజవాణి

ప్రజాశక్తి - క్యాంపస్ : తెలుగు సాహిత్యం ఎంతో విశాలమైనదని, విస్తతమైనదని దీని లోతుపాతులు ఎత్తుపల్లాలు తెలిసిన మహా పండితులకే అర్థమవుతుందని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ బి.తేజవాణి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం తెలుగు అధ్యయనశాఖలో తెలుగు సాహితీ సమితి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుశాఖ విభాగాధిపతి కొలకలూరి మధుజ్యోతి అధ్యక్షత వహించారు. డాక్టర్ బి.తేజవాణి మాట్లాడుతూ సాహిత్యం అనేదివిశాలమైనది, విస్తతమైనది అని అన్నారు. యుగపురుషుడు కందుకూరి వీరేశలింగం స్త్రీ విద్యను ప్రోత్సహించారని అన్నారు. గరిమెళ్ళ సత్యనారాయణ రాసినటువంటి మాకొద్దీ తెల్లదొరతనం పాటలోని దేశభక్తి గురించి కొనియాడారు. జాషువా పోరాటపటిమను, కొలకలూరి ఇనాక్ సాహిత్య స్ఫూర్తిని తెలిపారు. తెలుగు సాహితీ సమితి కార్యక్రమానికి సలహాదారు డాక్టర్ డి.యువశ్రీ మాట్లాడుతూ సాహితీ సమితి కార్యక్రమానికి అనేకమంది సాహితీవేత్తలను శాఖకు పిలిపించి వారితో సందేశం ఇప్పించడం ఆనందదాయకమన్నారు. అధ్యాపకులు డాక్టర్ వై.సుభాషిని, డాక్టర్ బి.లక్ష్మీప్రియ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

తిరుపతిలో అధునాతన 'గ్రోహెయిర్-గ్లోస్కిన్' క్లినిక్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అత్యాధునిక సౌకర్యాలతో తిరుపతి నగర ప్రజలకు అందుబాటులో అధునాతన గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ తన 24వ శాఖ ద్వారా సేవలను ప్రారంభించింది. తిరుపతి నగర పరిధిలోని ఏఐఆర్ బైపాస్ రోడ్డులో గ్రో హెయిర్ అండ్ గ్లో స్కిన్ ను మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్.శిరీష ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ శిరీష మాట్లాడుతూ గ్రోహెయిర్-గ్లోస్కిన్ క్లినిక్ లో మంచి అత్యాధునిక పరికరాలతో సేవలు అందించడానికి తిరుపతికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఫ్రాంచైజీ యజమాని అశ్విన్ రాజ్, కీర్తన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ప్రజలకు అన్ని సౌకర్య వసతులతో ఈ గ్రో హెయిర్ అండ్ గ్లో స్కిన్ ఏర్పాటు చేశామన్నారు. హెయిర్ రీగ్రోత్ అండ్ స్కిన్ ట్రీట్‌మెంట్‌లో ప్రముఖ బ్రాండ్‌గా పేరుగాంచిన ఈ క్లినిక్, అత్యున్నతమైన సేవ, అత్యాధునిక సాంకేతికత, జుట్టు తిరిగి పెరగడానికి అందుబాటులో ఉన్న వెల్‌నెస్ సొల్యూషన్‌లను అందించడంలో అత్యంత ప్రాముఖ్యతనిస్తుందన్నారు. 2021లో అధునాతన గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ మంచి ప్రజాధారణ పొందిందన్నారు. 2024 నాటికి 100 క్లినిక్ ల ఏర్పాటు లక్ష్యంగా ఉత్తమ సేవలతో అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, సురక్ష ఆస్పత్రి వైద్యులు హేమకుమార్ రెడ్డి, 15వ డివిజన్ కార్పొరేటర్ షాలిని మహేష్ రెడ్డి, శరణ్ వెల్ జె (బ్రాండ్ ఓనర్, ఎండి), క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి గుంటలో పడి చిన్నారి మృతి

ప్రజాశక్తి- కే వి బి పురం: నీటి గుంటలో పడి రెండేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన కె వి బి పురం మండలంలోని పెరిం దేశం గ్రామంలో చోటు చేసుకుంది.. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు పెరిం దేశం దళితవాడకు చెందిన నాగయ్య సుబ్బలక్ష్మి కుమార్తె నవ్య (2) అనే చిన్నారి ఇంటి వద్ద ఆడుకుంటూ పక్కనే ఉన్న నీటి తొట్టిలో ప్రమాదవశాత్తు పడి పడింది.



కొంతసేపటికి చిన్నారి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు గాలించగా ఇంటి బయట ఉన్న తొట్టిలో చిన్నారి ఉండటాన్ని గమనించారు వెంటనే చిన్నారిని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి కి తరలించగా అప్పటికే చిన్నారి మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

'స్వర్ణ'ముఖిలో ఇసుక 'తోడే'ళ్లు..!

స్వర్ణముఖి నది ఒకప్పుడు ఇక్కడి ప్రజలకు జీవనాధారంగా, తాగునీటి కొరత తీర్చేదిగా ఉండేది.. ప్రస్తుతం అధికార వైసిపి 'వ్యాపారానికి' అనువుగా మారింది.. ఇసుక తోడేళ్లు ఎద్దులబండ్లు తెచ్చి తవ్వేస్తున్నారు. ఎంచక్కా అపార్టుమెంట్ల ముందు గుట్టలు గుట్టలుగా నింపుతున్నారు.. గుట్టుచప్పుడు కాకుండా పక్క రాష్ట్రమైన తమిళనాడుకు యథేచ్ఛగా తరలిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారన్న విమర్శలున్నాయి.. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావును వివరణ కోరగా, అందరూ ఎద్దుల బండ్లపై ఇసుక తీసుకెకుతున్నారని, వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేమని చెప్పడం గమనార్హం. ఏదిఏమైనా ఇసుక తోడేళ్లకు ఉన్నతాధికారుల సహకారం యథేచ్ఛగా అందుతోందన్నది స్థానికుల వాదన. కొన్నాళ్లు పోతే స్వర్ణముఖి నది కాలగర్భంలో కలిసిపోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు.

గుట్టుచప్పుడు కాకుండా 'గుట్ట'లు తరలింపు
పక్క రాష్ట్రాలకు యథేచ్ఛగా వ్యాపారం
కోట్లకు పడగలెత్తుతున్న అధికార 'బిల్డర్లు'

ప్రజాశక్తి - నాయుడుపేట

నాయుడుపేట స్వర్ణముఖి నదిలో ఇసుక రోజురోజుకూ మాయమైపోతోంది. ఒకప్పుడు బంగారు వర్ణంలో మెరిసిపోతూ కళకళలాడే స్వర్ణముఖి నది నేడు ఇసుక పూర్తిగా మాయమై వ్యర్థాలతో కకావికలంగా మురికికూపంగా కనిపిస్తోంది. అధికారులు ఆదారిన పోతూ ముక్కు మూసుకుని పోతున్నారే తప్ప జీవనదిని కాపాడుకోవాలన్న ఆలోచన అధికారులకు, పాలకులకు లేకపోవడం గమనార్హం. నిర్మాణంలో ఉన్న ప్రతి అపార్టుమెంట్ ముందు ఇసుక గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తుంది. ఇసుక మొత్తం ఇలాగే తవ్వేస్తే నీటినిల్వ చేసే పరిస్థితి లేక భవిష్యత్‌లో జనం నీళ్లకోసం పరుగులు తీసే దుస్థితి ఎంతో దూరంలో లేదన్నది వాస్తవం. కమర్షియల్ కట్టడాలకు సముద్రం నుంచి వెలువడే ఇసుకను ఇసుక రీచ్‌లుగా మార్చుకుని అక్కడనుంచి ఇసుకను భారీ కట్టడాలకు వాడుకోవాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన విధానం. అయితే ఈ విధానాన్ని తుంగలో తొక్కి కక్కుర్తితో బిల్డర్లు, కాంట్రాక్టర్లు 'అమ్మ'లాంటి నదిలోని ఇసుకను ఎద్దులబండ్లు తెచ్చి మాయం చేసేస్తున్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో' ఇల్లిల్లు తిరుగుతున్న నాయకులకు నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటి ముందు స్వర్ణముఖి ఇసుక గుట్టలు గుట్టలుగా ఉన్నా కనిపించకపోవడం గమనార్హం. ఇకనైనా పాలకులు స్పందించి స్వర్ణముఖికి పూర్వవైభవం తీసుకురావాలని, వ్యర్థాలను తొలగించి, ఇసుక తవ్వకాలను ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి- కార్వేటినగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి త్రిశూల్ అన్నారు. మంగళవాడం ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు జగనన్న ఆరోగ్యసురక్షపై ఒక్కరోజు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రత్యేక అధికారి త్రిశూల్ మాట్లాడుతూ ప్రతి ఇంటా పలు వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేను నిర్లక్ష్యం చేయకుండా 15 నుంచి 30వ తేదీ వరకు సర్వేను పూర్తిచేయాలని ఆదేశించారు. సర్వే అనంతరం అక్టోబర్ 1 నుంచి గ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ప్రజలు కూడా ప్రభుత్వం చేపడుతున్న సర్వేకు సహకరించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో మోహన మురళీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిర్వహించే సర్వేకు వాలంటీర్లు విధిగా పాల్గొని రోగుల వివరాలను యాప్లో క్రోడీకరించాలని సూచించారు. ఎంఈవో విజయకుమార్, షామిని, సచివాలయ వైద్యాధికారులు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి త్రిశూల్

నేడు గంగమ్మ జాతర

- టీటీడీ ద్వారా చలువపందిళ్లు
- అలంకరణకు వందకేజీల పుష్పాలు

ప్రజాశక్తి- నగరి : నగరి గంగ జాతరకు ఎంతో ప్రాతినిధ్యం ఉంది. ఈ జాతరతో పాటు పరిసరాల్లో ఉన్న 72 గ్రామాల్లో జాతర జరుగుతుంది. దీంతో ఈ జాతర ప్రత్యేకతను సంతరించుకుంది. మంగళవారం ఉదయం నుంచే గంగమ్మ కొలువుధీరే ప్రాంతంలోను, దేశమ్మ, ఓరుగుంటాలమ్మ ఆలయాల వద్ద మహిళలు భారీ సంఖ్యలో పొంగళ్లు పెట్టారు. ఇప్పటికే గంగమ్మ దర్శనానికి భక్తుల రద్దీని నియంత్రచడానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. జాతర మొక్కుబడులలో ప్రధానమైన వెయ్యికన్నుల దుత్త, అగ్గిసట్టి విక్రయాలు ఊపందుకున్నాయి. వేపాకుసారెను సమర్పించేందుకు యువకులు వేపాకురెమ్మల సేకరణలో నిమగ్నమయ్యారు. ప్రధాన రహదారి పొడవునా విద్యుత్ ధీపాల కాంతులు జాతరకు అదనపు శోభనిస్తున్నాయి. జాతరలో చిన్నారులను ఆకట్టుకునే భారీ రంగుల రాట్నాలు ఏర్పాటయ్యాయి. జాతరను పురస్కరించుకొని టీటీడీ వారు ఈ ఏడాది ప్రప్రథమంగా ఆలయం వద్ద భారీఎత్తున చలువపందిళ్లు ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పుష్పాలంకరణకు వందకేజీల పుష్పాలను టీటీడీ అందించింది. ప్రధాన మార్గాలలోని కూడళ్ల వద్ద మంత్రి ఆర్కేరోజా జాతర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఆర్చులు జాతరకు కొత్తకళను తీసుకువచ్చింది. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ధీపాలంకరణలు అబ్బురపరచింది.

అవ్వాతాతలకు కళ్ల అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి- సోమల: వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా ఇరికిపెంట సచివాలయంలో మంగళవారం వైద్యాధికారులు సిబ్బంది, ఆశా కార్యకర్తలు 37మంది అవ్వాతాతలకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. వైద్య అధికారి జయసింహ మాట్లాడుతూ వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా పలువురికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరమైన వారికి ప్రభుత్వం ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, ఏఎన్ఎం మదనిక, ఎంఎల్‌హెచ్‌పి శాంభవి, సిహెచ్ఓ అమర్నాథ్, ఆశా కార్యకర్తలు గుణవతి, శ్రీ లక్ష్మీ, నాగరత్న పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: అవ్వాతాతలకు వైఎస్ఆర్ కంటి వెలుగులో భాగంగా తుంబకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చంగల్ రాయులు కంటి అద్దాలను పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని కీరమంద గ్రామంలో ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా 30మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎంపిహెచ్ఓ రమాదేవి, ఎంపీ సిహెచ్.సుష్మ, ఆరోగ్య కార్యకర్త భారతి, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి- సోమల: సోమల పోలీస్ వారి వాహన తనిఖీలలో సారా తరలిస్తూ పట్టుబడ్డ హోండా డ్రీమ్ వాహనాన్ని నేడు 13వ తేదీ పుంగనూరు పోలీస్ స్టేషన్‌లో వేలంపాట వేయనున్నారని ఆసక్తి కలిగిన వారు ఉదయం 10 గంటలకు పుంగనూరు పోలీస్ స్టేషన్ వద్దకు హాజరై వేలంపాటలో పాల్గొనవచ్చునని ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు.

వాహనాలు వేలం : సీఐ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్టు సీఐ నాగరాజు రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకి పోలీస్‌స్టేషన్ ఆవరణంలో అక్రమమద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలను వేలం కార్యక్రమం జరుగుతుందని, నాలుగు కార్లు ఒక ద్విచక్ర వాహనాన్ని వేలం వేయబడుతుందని ఆసక్తి గలవారు ముందస్తు సమాచారం అందించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. వేలంలో పాల్గొన్న వారికి పాట ముగియగానే ధరావత్ నగదును చెల్లించి వాహనంలో స్వాధీనం చేసుకోవాలన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల పరిధిలోనీ 21పంచాయతీలలో అర్హులైన వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు 383 మందిని గుర్తించి వారికి నూతన పింఛన్లు ఎంపీడీవో కార్యాలయం పరిధిలో మంగళవారం ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ఆధ్వర్యంలో జడ్పిటిసి కేశవులు అధ్యక్షతన పంపిణీ చేశారు. కార్యక్రమంలో 21 పంచాయతీ పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సారావిక్రేతలు అరెస్ట్

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి సత్రవాడ దళితవాడలో సారా విక్రయిస్తున్న కన్నియప్పన్ (46), పంచాక్షరం (42) అనే వ్యక్తులను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ వర్ధనాదేవి అరెస్ట్ చేశారు. మంగళవారం సమాచారం మేరకు సారా విక్రయాలపై ప్రాంతంలో సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించిన ఆమె సారా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 5 లీటర్ల చొప్పున సారాను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. తనిఖీలో ఎస్ఐ భానుప్రకాష్, హెడ్‌కానిస్టేబుల్ బాలముని, మోహన్‌రెడ్డి, విజయకుమార్, సతీష్, పీసీలు కార్తికేయన్, గురవయ్య, కష్ణవేణి పాల్గొన్నారు.

మల్లప్ప దేవాలయానికి రూ.7లక్షలు విరాళం

ప్రజాశక్తి-గుడుపల్లి: మండలంలోని సంగనపల్లి వద్ద ఉన్న మల్లప్పకొండపై వెలసియున్న శ్రీ ప్రసన్న శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం కుంభాభిషేకం మహోత్సవంకు రెస్కో ఛైర్మన్ సెంథిల్ కుమార్ రూ.7లక్షల విరాళం అందించారు. మల్లప్ప దేవాలయం పునఃనిర్మాణం పూర్తికాగా ఆలయ కుంభాభిషేకం కోసం సెంథిల్ కుమార్ ఈ విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కష్ణమూర్తి, ఎంపిపి వరలక్ష్మి, వైస్‌ఎంపిపి శ్రీనివాసులు, సర్పంచులు అమర్‌నాథ్, గోవింద రాజులు, దేవరాజులు, ఉపసర్పంచ్ సుబ్బు, సంపంగి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'సముద్రయాన్' ప్రయోగానికి చురుగ్గా ఏర్పాట్లు

- 'బ్లూ ఎకానమీ' ద్వారా 4శాతం వృద్ధిరేటు
- తిరుపతి టెక్నాలజీ సదస్సులో డాక్టర్ రవిచంద్రన్

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

గగన్‌యాన్ తరహాలో సముద్రయాన్‌కు భారత శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారనీ, వచ్చే ఏడాది ఈ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశం ఉందని కేంద్ర భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ రవిచంద్రన్ చెప్పారు. డీప్ ఓషన్ టెక్నాలజీ మిషన్లో భాగంగా సముద్ర వనరులు, సముద్ర గర్భంలోని జీవ వైవిధ్యంపై అధ్యయనం చేసేందుకు ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు ఆయన వివరించారు. తిరుపతి ఇన్నోవేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ, విజ్ఞానభారతి సంయుక్తంగా తిరుపతి ఐఐటీలో మంగళవారం నేషనల్ సైన్స్ అండ్ టెక్నాలజీ మిషన్స్ పై నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో డాక్టర్ రవిచంద్రన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగ్గురు అక్వానాట్స్‌తో ప్రయాణం చేయడానికి అనువైన జలాంతర్గామిని ఈ పరిశోధనకు సిద్ధం చేస్తున్నట్లు డాక్టర్ రవిచంద్రన్ పేర్కొన్నారు. అంతేకాకుండా సముద్ర జల చరాలను గుర్తించడమే కాకుండా వాటి పరిరక్షణకు డీప్ సీ డైవర్సిటీ పరిశోధన జరుగుతుందన్నారు. ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్ వంటి సముద్ర ఆర్థిక వనరులను సమగ్రంగా గుర్తించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. భారత ఆర్థిక వద్ధి రేటులో 4 శాతం బ్లూ ఎకానమీ ద్వారా సమకూరుతున్నట్లు రవిచంద్రన్ వివరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన నీతి ఆయోగ్ మెంబర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ కే.సారస్వత్ మాట్లాడుతూ సమాజ స్థితి గతులను సైన్స్ మారుస్తుందన్నారు. స్థిరమైన సమాజం కోసం శాస్త్ర సాంకేతిక రంగాన్ని సమగ్రంగా అభివద్ధి చేసుకోవాలన్నారు. టెక్నాలజీ ద్వారా సంపదను సష్టించుకోవాలని సూచించారు. డీఆర్డీవో డైరెక్టర్ జనరల్ డాక్టర్ బికే దాస్ డీఆర్డీవో సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారత రాడార్లు, ఆయుధాల సామర్థ్యాన్ని వివరిస్తూ టెక్నాలజీ వద్ధి కోసం డీఆర్డీవో చేస్తున్న కషిని వివరించారు. శాంతాబయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ, జ్ఞానం లేని విద్య, మానవత్వం లేని మనిషి వ్యర్థమన్నారు. హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను తయారు చేసిన నేపథ్యాన్ని వివరిస్తూ, కష్టాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరూ సత్ఫలితాలను సాధిస్తారన్నారు. తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ తన స్వాగతోపన్యాసంలో ఐఐటీ గురించి వివరించారు. పరిశోధనలను పెంచేందుకు జరుగుతున్న కృషిని వివరించారు. తిరుపతి ఐఎస్‌టీఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ డి నారాయణరావు మాట్లాడుతూ, సైన్స్ అండ్ టెక్నాలజీ పై విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లకు సమగ్రమైన అవగాహన కల్పించడమే కాకుండా తగినవిధంగా ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఐఎస్‌టిఎఫ్ ప్రారంభించామన్నారు. ఈ వేదిక ద్వారా పరిశోధనల అవకాశాలను మెరుగుపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఐటి డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ, విజ్ఞానభారతి ప్రతినిధి త్రిస్టా ఠాకూర్, ఐఎస్టిఎఫ్ కార్యదర్శి టి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూమి ఆక్రమణ

సమావేశంలో మాట్లాడుతున్న దళితులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తమ భూమిని ఆక్రమించుకునేందుకు తమపై దౌర్జన్యం చేస్తున్నారని చిత్తూరు మండలం అయ్యప్పగారిపల్లి దళితవాడకు చెందిన నాగరాజు, శివకుమార్‌లు విలేకరులను ఆశ్రయించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులమైన తమకు తరతారాలుగా గ్రామ రెవెన్యూలో సర్వే నెం. 282/2లో 1.68 సెంట్ల భూమి ప్రభుత్వ పరుంబోకు భూమి ఉందని, ఇది తమ తాతల కాలం నుండి సుమారు 80 సంవత్సరాలుగా చదును చేసికొని వర్షాధార పంటలు సాగుచేసుకని జీవిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా కందులు, అలసందులు పంటలు వేశామని, అయితే సదరు గ్రామానికి చెందిన బోయ కులస్తుడు కేశవులు, మారియమ్మ తాము సాగుచేసిన పంటను ట్రాక్టరుతో దౌర్జన్యముగా దున్ని నాశనం చేశారని వాపోయారు. ఎందుకు ఇలా చేశారిని అడిగతే శివకుమార్ అవి తమ భూములని, మా భూమిలో పంటను ఏమైనా చేస్తామంటూ దురుసుగా సమాధానం ఇచ్చారని తెలిపారు. తమ వద్ద పట్టాలున్నాయని దౌర్జన్యం చేశారని పట్టాను చూపాలని అడిగితే కులం పేరుతో దూషించారని, ట్రాక్టర్‌తో తొక్కించి చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

అక్రమ పట్టాలు రద్దు చేయాలని దీక్ష

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రూరల్ మండలం అక్కుర్తి గ్రామం పరిధిలో దళితులు సాగు చేసుకుంటున్న భూములపై అగ్రకులస్తులకు జారీ చేసిన అక్రమ పట్టాలను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట అక్కుర్తి గ్రామానికి చెందిన బాధిత దళితులు మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వీరి దీక్షకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ అక్కుర్తి రెవెన్యూ పరిధిలోని సర్వే నం.73, 382లలో సుమారు 9 ఎకరాల దరఖాస్తు భూమిని ఆ గ్రామానికే చెందిన పది దళిత కుటుంబాల వారు 40 ఏళ్లుగా చేసుకుంటున్నారని చెప్పారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు జారీ చేయాలని ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరిగినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. అయితే ఆ భూములకు ఎలాంటి సంబంధంలేని అగ్రకులస్తులకు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా పట్టాలు జారీ చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అగ్రకులస్తులకు జారీ చేసిన అక్రమ పట్టాలను రద్దు చేసి దళితులకివ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రిలే దీక్షలు కాస్త ఆమరణ నిరాహార దీక్షలవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, వెలివేంద్రం, అక్కుర్తి దళితులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎస్‌డిహెచ్‌ఆర్ ఫ్రెషర్స్‌డేలో అభినయ్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే ఎస్‌డిహెచ్‌ఆర్ లక్ష్యమని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహతి ఆడిటోరియంలో ఎస్‌డిహెచ్‌ఆర్ విద్యాసంస్థల ఫ్రెషర్స్‌డే జరిగింది. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ అభినయరెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలకు పైగా తిరుపతిలో ప్రారంభించబడిన ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు ఆర్థికంగా ఎదిగేటట్లు చేయటం ఎంతో అభినందనీయమన్నారు. ఎస్డిహెచ్ ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు పలు ఎమ్ఎన్‌ఓ కంపెనీలతో ఒప్పందం చేసుకుని వేలాదిమంది విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత తమదేనన్నారు. అనంతరం సినీ మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి విద్యార్థులను ఎంతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉషా పాల్గొన్నారు.

నిమజ్జన కమిటీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని మంగళవారం ఇందిరా మైదానంలో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రారంభించారు. చవితి వేడుకలను ఐక్యంగా నిర్వహించి మూడోరోజు నిమజ్జనం పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఊకా విజయ్ కుమార్ ,వెంకటేష్ గుండాల గోపీనాథ్, డిప్యూటీ మేయర్లు అభినయ రెడ్డి, ముద్ర నారాయణ, కార్పొరేటర్లు వెంకటేశులు, నరసింహ చారి, టౌన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ వాసు, వారధి విష్ణు పాల్గొన్నారు.